**భూటాన్ రాజు గౌ. జీగ్మే ఖేసర్ నమ్గ్యేల్ వాంగ్ చుక్ భారత అధికారిక పర్యటన (6-10 జనవరి 2014) పై సంయుక్త ప్రకటన**

జనవరి 9, 2014

1. భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ఆహ్వానము పై , భూటాన్ చక్రవర్తి మరియు రాణి జనవరి 6-10,2014 లలో భారత్ ను అధికారిక పర్యటన చేశారు. వారి తోటి పాటు రాయల్ భూటాన్ ప్రభుత్వపు గృహ మంత్రి ల్యోంపో దంచో దోర్జీ , విదేశీ మంత్రి ల్యోంపో రింజిన్ దోర్జీ , ఆర్థిక వ్యవహారాల మంత్రి , ల్యోంపో నోర్బు వాంగ్ చుక్ మరియు సీనియర్ అధికారుల బృందము వచ్చింది.

2. ఈ పర్యటనలో, వారి మేజేస్టి లు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ను కలిసి వారితో పరస్పర ఆసక్తి కలిగిన అనేక విషయాల పై చర్చలు జరిపారు. రాష్ట్రపతి భవనము లో మరమ్మతులు చేసి కొత్తగా చేయబడిన అతిథి గృహము లో మొట్ట మొదటిగా తమ కు బస ఏర్పాటు చేసినందుకు వారి మేజేస్టి లు రాష్ట్రపతి కి తమ మెచ్చుకోలు తెలియ చేశారు. రాష్ట్రపతి వారి గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు.

3. ఉప రాష్ట్రపతి, శ్రీ ఎం. హమీద్ అన్సారీ, యూపీఏ చైర్ పర్సన్, శ్రీమతి సోనియా గాంధీ, ఆర్థిక మంత్రి, శ్రీ పి.చిదంబరం, గృహ మంత్రి, శ్రీ సుశీల్ కుమార్ షిండే , విదేశీ మంత్రి,శ్రీ సల్మాన్ ఖుర్షీద్, కామర్స్ & ఇండస్ట్రి మంత్రి శ్రీ ఆనంద్ శర్మ , రాజ్య సభ లో ప్రతిపక్ష నాయకుడు శ్రీ అరుణ్ జైట్లే , జాతీయ భద్రత సలహాదారు శ్రీ శివ్ శంకర్ మెనన్ మరియు విదేశాంగ కార్య దర్శి శ్రీమతి సుజాత సింగ్ భూటాన్ చక్రవర్తి ని వెళ్ళి కలిశారు.

4. గౌ. భూటాన్ చక్రవర్తి భారత ప్రధాని డా.మన్ మోహన్ సింగ్ తో విస్తృత మైన చర్చలు జరిపారు. ప్రధాన మంత్రి వారి మేజేస్టి ల గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు. ఇద్దరు నేతలు ద్వైపాక్షిక సంబంధాల పై, మరియు పరస్పర ఆసక్తి కలిగిన ప్రాంతీయ మరియు

అంతర్జాతీయ విషయాలపై అభిప్రాయలు వెల్లడించు కొన్నారు. రెండు దేశాల మధ్య చారిత్రాత్మముగా వున్న గట్టి స్నేహ బంధమును మరియు అర్ధము చేసుకొనే గుణమును వారు గుర్తు చేసుకొన్నారు. రెండు దేశముల మధ్య బాగా వున్న ద్వైపాక్షిక సంబంధాల పై ఇద్దరు నేతలు సంతృప్తి వ్యక్తము చేస్తూ వాటిని మరింత బలోపేతం చేయాలన్న తమ ఆకాంక్ష ను పునరుద్ఘాటించారు. భూటాన్ కు భారత్ నుండి అందుతున్న వెలకట్టలేని సాయం పై భూటాన్ చక్రవర్తి వారి మరియు భూటాన్ ప్రజల కృతజ్ఞత ను తెలియ చేశారు.

5. రెండు దేశముల బంధములను కలిపి వుంచుతున్న నమ్మకము , సహకారము మరియు అర్ధము చేసుకొనే తత్వమును ప్రతిబింబిస్తూ, అన్నీ సమావేశములు చక్కని స్నేహపూర్వక వాతావరణము లో జరిగినవి. ప్రధాన మంత్రి మరియు ఇతర నేతలు అందరు భూటాన్ యొక్క సర్వతోముఖ అభివృద్ధికి మరియు జల విద్యుచ్ఛక్తి అభివృద్ధికి తమ సపోర్ట్ ను తెలియ చేశారు.

6. తమ కు తమ బృందానికి అందించిన మరచిపోలేని ఆతిధ్యానికి భూటాన్ చక్రవర్తి భారత్ ప్రభుత్వానికి మరియు ప్రజలకు తమ గాఢ ప్రశంసలను తెలియ చెప్పారు. రెండు దేశముల మధ్య తరచు జరిగే ఉచ్చ స్థాయి పర్యటనలకు ఊతం ఇవ్వటానికి మరియు ఇద్దరి మధ్య వున్న ప్రత్యేక స్నేహాన్ని బలోపేతం చేయటానికి ఈ పర్యటన సహాయపడింది.

న్యూ ఢిల్లీ

జనవరి 9, 2014